క్లుప్తంగా

ఘనంగా ముగిసిన కబడ్డీ పోటీలు



విజేతలతో డీఎస్పీ శ్రీధర్, ఉపాధ్యాయులు

రాయచోటి టౌన్ : రాయచోటి పట్టణంలో ఐకె ఒలంపియాడ్ పాఠశాల ఆవరణంలో జరుగుతున్న కబడ్డీ పోటీలు బుధవారం ఘనంగా ముగిశాయి. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలు ఎంతో ఆసక్తికరంగా, క్రీడాస్ఫూర్తిగా సాగాయి. బహుమతుల ప్రదానానికి రాయచోటి శ్రీధర్ పాల్గొని పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలతోపాటు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. క్రీడల ద్వారా విద్యార్థుల మానసిక, శారీరక దారుఢ్యం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్‌రెడ్డి, శివగంగిరెడ్డి, శ్రీనివాసరాజు, అమర్నాథరెడ్డి, వీరాంజనేయులు, లలితమ్మ, సులోచన, పుష్పా, కరుణాకర్, ఆలీ, పీడీలు పాల్గొన్నారు.

వేగంగా మాఢవీధుల పనులు

రాయచోటి టౌన్ : భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారి ఆలయ మాఢవీధుల పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు పోలంరెడ్డి విజయ, ఆలయ ఈఓ డివి రమణారెడ్డిలు మాట్లాడుతూ స్వామి వారి పల్లకీ మాఢ వీధులలో తిరిగేందుకు త్వరగా రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాల తగ్గకుండా త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

పెనగలూరు : మండలంలోని కంబాలకుంట వద్ద పోలీసులు ఎస్ఐ హేమాద్రి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీని ముమ్మరంగా నిర్వహించారు. ఈ తనిఖీలలో లైసెన్సులు లేని, వాహన ధృవీకరణ పత్రాలు లేని వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే అధిక లోడుతో వస్తున్న ఆటో డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షను జయప్రదం చేయండి

రాయచోటి అర్బన్ : సీపీఎస్ రద్దు డిమాండ్‌తో ధర్మస్థలిలో చేపట్ట తలపెట్టిన సంకల్ప దీక్షను ఉద్యోగ, ఉపాధ్యాయులంతా జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం ఆయన యూటీఎఫ్ నేతలతో కలసి సంకల్ప దీక్ష పోస్టర్లను విడుదల చేశారు. ఫిబ్రవరి 3వతేదీన గన్నవరం దగ్గరలోని ధర్మస్థలిలో జరిగే ఈ దీక్షను ఉపాధ్యాయులు పాల్గొని సీపీఎస్ రద్దు పోరాటానికి మద్దతివ్వలంటూ కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాల్‌నాయక్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్రారెడ్డి, రాయచోటి మండల ప్రధాన కార్యదర్శి రాజారమేష్, నేతలు ప్రసాద్, కిఫాయత్, అమీనుల్లా తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

రాజంపేట రూరల్ : గోమాత ప్రియుల సమావేశం బుధవారం ఓసీ క్లబ్‌లో నిర్వహించారు. అదే సమావేశంలో నూతనంగా గోవు సంరక్షణ సేవ సమితి అనే కమిటీని ఏర్పాటు చేసి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఓవీ శివారెడ్డి, ఉపాధ్యక్షులుగా వీ శ్రీధర్‌బాబు, టీ రవిచంద్రప్రసాద్, సెక్రటరిగా రవీందర్‌రాజు, ట్రెజరర్‌గా పీ నాగేశ్వరనాయుడు, శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గోమాత ప్రియులు ఎం శేఖర్, ఏ అసోక్‌కుమార్, శంకర్, డీ సూరీ, నందకిషోర్, చంద్రఓబుల్‌రెడ్డి, మధు, సీ చంద్రమౌళి, ఏ రాజా, ఎం బాలాజీ, దయానంద్, ఈశ్వరయ్య, కే ప్రసాద్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా పారిశుధ్య పనులు

సిద్దవటం : మండల కేంద్రంలోని దిగువపేట ప్రధాన బస్టాప్ వద్ద బుధవారం పారుశుధ్య పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఇన్‌చార్జి ఎంపీడీఓ పులిరామ్‌సింగ్ తెలిపారు. దిగవపేట ప్రధాన రహదారి వద్ద మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుండంతో ప్రయాణీకులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి రావడంతో స్థానిక సర్పంచ్, నాగరాణి, గ్రామ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మురుగు నీరు నీల్వలను తొలగించి కల్వర్టులోని పూడిక తీత పనులను జేసీబీ యంత్ర సాయంతో కూలీలతో చేయించామన్నారు.

బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వీరబల్లి : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ అందించే పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీబీ క్యాషియర్ హనుమంతరావు కోరారు. బుధవారం సోమవరం గ్రామంలో స్వయం సహాయ సంఘాలకు బ్యాంక్ పథకాలు గురించి అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజన్లకు టర్మ్ డిపాజిట్లపై ఒక సంవత్సరానికి వచ్చే వడ్డీతోపాటు రూ. 50 వేలు వరకు ఎటువంటి పన్ను ఉండదన్నారు. మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నేట్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఖాతాదారులు, సిబ్బంది ఉన్నారు.

ఆర్థిక భరోసా అందించడమే లక్ష్యం

గడపగడపకు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



వృద్ధుడికి పథకాలను వివరిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : రాష్ట్రంలో పేదలకు ఆర్థిక భరోసాను అందించడమే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను అందిస్తున్నారని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండలంలోని శెట్టిగుంట–2 సచివాలయం పరిధిలోని పెద్దపాడు, బీసీ కాలని, తురకపల్లె గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ఆయా కుటుంబాలకు సీఎం జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా గత మూడున్నరేళ్ళలో చేకూరిన ప్రయోజనాలను బుక్‌లెట్లతో వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలోనే 98.5 శాతానికి పైబడి నెరవేర్చామన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలని, లేకుంటే అందుకు గల కారణాలను, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వారికి మేలు చేకూర్చడమే లక్ష్యంగా మీ వద్దకు వచ్చినట్టు తెలిపారు. కుల, మత, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జెట్పీటీసీ రత్నమ్మ, అంబటి మురళీ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, మార్కెట్‌కమిటి చైర్మన్ సుబ్బరామరాజు, బత్యాల నందగోపాల్, మనోహర్, మహేష్, తోట శివసాయి, నాగేంద్రరాజు, మల్లు క్రిష్ణారెడ్డి, దామర్ల సిద్దయ్య, నారాయణరెడ్డి, పెంచలయ్య, నరసింహులు, షరీఫ్, సాంబ, రమణారెడ్డి, రాజారెడ్డి, ఇర్ఫాన్, దాడిశెట్టి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శంకరమఠ శంకుస్థాపన

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని కొత్తకోడూరులో నిర్మించ తలపెట్టిన జగద్గురు ఆదిశంకరాచార్య శంకర మఠ నిర్మాణానికి జరుగుతున్న పూజలలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగద్గురు శంకరాచార్య మహిమల గురించి ప్రతి ఒక్కరికీ తెలియాలంటే శంకర మఠ నిర్మాణం దిగ్విజయంగా జరగాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కిషోర్‌రెడ్డి, వ్యవసాయ మండలి జిల్లా చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, నాయకులు ఆర్సీసురేష్‌బాబు, సీహెచ్‌రమేష్, మండలనాగేంద్ర, సుధాకర్‌రాజు, సంఘనాయకులు చిందుకూరి సుబ్రమన్యం, ఓరుగంటి అనీల్, సురేష్ బాబు, పవన్‌కుమార్‌శర్మ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని సమిష్టిగా నిర్మూలిద్దాం



రాజంపేట రూరల్: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారి శైలజ

రాజంపేట రూరల్ : కుష్టు(లెప్రసీ) వ్యాధిని ఆదిలోనే గుర్తించి నిర్మూలిద్దామని జిల్లా అడిషనల్ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ శైలజ తెలియజేశారు. స్థానిక రీజెన్సీ నలంద పాఠశాలలో బుధవారం స్పర్శ కార్యక్రమంను స్కూల్ యాజమాన్యం శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కుష్టు వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుందో వివరించారు. ఈ వ్యాధిని ఎలా గుర్తించాలో అవగాహన కల్పించారు. డీపీఎంఓ శంభుప్రసాద్, పీపీ యూనిట్ టీహెచ్ఎల్ వార్డు మెడికల్ అధికారులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ వికాస్, డాక్టర్ లక్ష్మి ప్రసన్న, డాక్టర్ చైతన్య, డీపీఎంఓ సురేష్, డీఈఓ నీరజ, ఏఎన్ఎం లీలావతి, సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లిలో...

లక్కిరెడ్డిపల్లి : స్పర్శలేని లెప్రసీ మచ్చలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోనంపేట వైద్యులు సిద్దయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కుష్టువ్యాధి, పోలియో, మసూచి గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుష్టువ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రవీంద్ర సూపర్‌వైజర్లు మణి, ఏఎన్ఎంలు, హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : కుష్టు వ్యాధిని చికిత్స ద్వారా నియంత్రించవచ్చునని మండల వైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గున్నికుంట్ల గ్రామంలోని ప్రజలకు కుష్ఠి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన (గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శరీరంపై ఎక్కడైన స్పర్శ లేని మచ్చలు, గోధుమరంగు మచ్చలు, ఎర్రటి మచ్చలు, కన్నబొమ్మల వెంట్రుకలు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికే ప్రతి గడపకు



నవరత్నాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా తదితరులు

సుండుపల్లె (వీరబల్లి) : సమస్యల పరిష్కారానికే ప్రతి గడపకు వచ్చినట్లు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. బుధవారం సుండుపల్లె మండలం ముడుంపాడులో గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివని చెప్పారు. ప్రతి ఇంటి వెళ్లి సంక్షేమ లబ్ధిని తెలియజేస్తూ, సమస్యలపై ఆరా తీశారు. కొన్ని గ్రామాలలో తమకు పింఛన్ రావడం లేదని ఎమ్మెల్యే ఎదుట వృద్ధులు తెలుపగా అర్హులకు పింఛన్లు అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఠంచన్‌గా పింఛన్ అందిస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని, టీడీపీ, ప్రతిపక్షాలు చేసే విమర్శలు, ప్రలోభాలకు తలొగ్గకుండా వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంగా చేసుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె ఎంపీపీ బుక్కే రాజమ్మ, జెడ్పీటీసీ ఇస్మాయిల్, గ్రామ సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోండి

- కొర్లకుంట గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి
- సచివాలయం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభించిన గడికోట



లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గడప గడపలో సంక్షేమ కాంతులు వెదజల్లుతున్నాయని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొర్లకుంట గ్రామంలో చావిడిపల్లి, గుట్ట, పెద్దిరెడ్డిగారిపల్లె, హరిజనవాడ, బయ్యారెడ్డిగారిపల్లె, పుల్లారెడ్డిగారిపల్లె, కుమ్మరపల్లె, ఓరంవాండ్లపల్లె, కొర్లకుంట బస్టాండ్‌లలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గడప గడపకు వెళ్తుంటే మహిళలు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ప్రతిపక్ష నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు అనేకపాట్లు పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాల వారిని విస్మరించారన్నారు. జగనన్న వారిని హక్కున చేర్చుకొని వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. రానున్న ఎన్నికలలో తిరిగి అధికారం పొందాలనే ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీలు జిమ్మిక్కులు చేస్తున్నాయన్నారు.

విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు

వైద్య, విద్య, వ్యవసాయ రంగాలలో సీఎం జగన్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొర్లకుంట విలేజ్ క్లీనిక్ సచివాలయ భవన ప్రారంభోత్సవంలో మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అన్ని సేవలను వారి ఇంటి ముగింట తెచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అని తెలిపారు. ప్రజలు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లా సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యదుభూషన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు భానుమూర్తి రెడ్డి, సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, కృష్ణారెడ్డి, ఉమా ప్రభాకర్, హనుమాన్ నాయక్, రామాంజుల రెడ్డి, ఎంపీటీసీలు గడ్డం చంద్రప్రకాష్ రెడ్డి, పేరం జనార్దన్ రెడ్డి, హమానుల్లా బీసీ నాయకులు వల్లపు నాగేష్, రెడ్డి కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

రాయచోటి : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిలు అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని గాలివీడు మార్గంలో డాక్టర్ సి.అరుణ్‌కుమార్ రెడి, డాక్టర్ అర్చన రెడ్డిలచే నూతనంగా ఏర్పాటైన అరుణ్ చిన్న పిల్లల ఆసుపత్రి ప్రారంభంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న డీఏఓ ఉమామహేశ్వరి

సంబేపల్లె : రైతులు సాగు చేసిన పంటలలో సస్యరక్షణతో పాటు యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి వస్తుందని డీఏఓ ఉమామహేశ్వరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నారాయణరెడ్డిపల్లె, మోటకట్ల, గురిగింజకుంట, గున్నికుంట్ల గ్రామాలలో రబీలో చేసిన పంటలను బుధవారం ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు వేరుశనగ పంటలో ఆకుపచ్చ తెగలు నివారణకు గాను 1 లీటర్ నీటికి టిల్ట్ 1 ఎం.ఎల్ చొప్పునా లేదా 1లీటర్ నీటి సాఫ్ రెండు గ్రాముల చొప్పు పిచికారీ చేయాలన్నారు. అనంతరం ఈ క్రాప్ పంట నమోదైన రైతులతో ముఖాముఖిగా చర్చించారు. పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈఏఓ వెంకటరమణారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ వాసుదేవరెడ్డి, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

'రైళ్ల హాల్టింగ్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంది

నందలూరు(రాజంపేట) : నందలూరు, రాజంపేట, ఓబులవారిపల్లె, పుల్లంపేట, రైల్వేకోడూరు స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్ కోసం రాజంపేట లోక్‌సభ సభ్యుడు మిథున్‌రెడ్డి కృషి చేస్తున్నారని డీఆర్‌యూసీసీ సభ్యుడు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నందలూరులో ఐకేపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల కార్యక్రమానికి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రైళ్ల హాల్టింగ్‌కు సంబంధించి రైల్వేమంత్రిని కోరారన్నారు. జిల్లాలో రైల్వేపరంగా నందలూరు రైల్వేకేంద్రంలో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆవిషయంపై ఎంపీ రైల్వేమంత్రి దృష్టికి తీసుకెళ్లారన్నారు. నందలూరు రైల్వేకేంద్రం ప్రాముఖ్యతను లోక్‌సభలో ప్రస్తావించిన తొలి ఎంపీ మిథున్‌రెడ్డి అని కొనియాడారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో నాయకుడు మేడావిజయశేఖర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచి వేల్పుల లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యుడు సుభాన్, ఐకెపీఎస్ అధ్యక్షుడు పోతురాజు మస్తానయ్య, ప్రధానకార్యదర్శి ఆర్ముగం విశ్వనాధ్,కోశాధికారి జుల్ఫీకర్, సీపీఐ ఏరియా కార్యదర్శి మహేష్, వైఎస్సార్‌సీపీ యువజన నేత పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, మజ్దూర్ యూనియన్ మాజీ కార్మిక నేత కమాల్‌బాషా, హెచ్‌ఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వేపగుంట డేవిడ్, స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వేపగుంట సాంరాజ్‌తోపాటు పలువురు విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా థియేటర్లలో పరిశుభ్రత పాటించాలి

తంబళ్లపల్లె: ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఎంపీహెచ్‌ఈఓ సరళ సూచించారు. బుధవారం తంబళ్లపల్లె విజయ సినిమా థియేటర్‌ను తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, మూత్ర విసర్జనశాలలు పరిశీలించారు. థియేటర్‌కు వచ్చే ప్రేక్షకుల సౌకర్యార్థం పరిశుభ్రత తప్పనిసరన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. ఆమె వెంట ఎంపీహెచ్ఎస్ బాలపెంచులయ్య, సీహెచ్‌వో సుమతి, రమణ ఉన్నారు.

లారీ ఢీ కొని యువకుడు మృతి

ఓబులవారిపల్లె : మండలంలోని కొర్లకుంట జాతీయ రహదారిపై లారీ ఢీ కొనడంతో సుగాలి గోవింద నాయక్ (21) అనే యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు కర్నూలు జిల్లా ఆలూరు (ఏ) తాండ గ్రామానికి చెందిన సుగాలి గోవింద నాయక్ కొర్లకుంట విద్యుత్ సబ్ స్టేషన్‌లో కాంట్రాక్టర్ వద్ద కూలీ పనులు చేస్తుండేవాడు. బుధవారం ఉదయం కొర్లకుంట విద్యుత్ సబ్ స్టేషన్‌లో టిఫిన్ తిని తాగునీటి కోసం జాతీయ రహదారి దాటుతుండగా కడప వైపు వెళ్తున్న సిమెంట్ ట్యాంకర్ ఢీ కొంది. దీంతో గోవింద నాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ నాయక్‌ను రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం 7 గంటలకు మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

మదనపల్లె సిటీ: రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని ఆర్టీసీ డిపో–2 మేనేజర్ ఆర్‌సీ నిరంజన్ అన్నారు. బుధవారం ఆర్టీసీ సిబ్బంది రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక టుటౌన్ పోలీసు స్టేషన్ నుంచి మల్లికార్జున సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. భద్రతా సూక్తులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో రేవతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామమూర్తి, జ్ఞానాంబిక, శ్రీనివాస డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

జాతరలో సామాన్య భక్తులకు పెద్దపీట



జాతర ఏర్పాట్లపై సమీక్షిస్తున్న సీఐ యుగంధర్

లక్కిరెడ్డిపల్లి : గంగమ్మ జాతరకు వచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేసేలా అధికారులు సమన్వయంతో పనిచేద్దామని సీఐ యుగంధర్, డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు, ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ప్రత్యేక అధికారి రవీంద్రరాజు, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం గంగమ్మ ఆలయ ప్రాంగణంలో మండలంలోని అన్నిశాఖల అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 21, 22 తేదీల్లో జరిగే జాతర జరిగే మూడు రోజులు అధికారులు అందబాటులో ఉండి, అన్ని సౌకర్యాలను ఎప్పటికప్పుడు చూసుకోవాలని సూచించారు. జాతర దృష్ట్యా రోడ్లను బాగు చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అమ్మవారి ఛాందినీ బండ్లు కట్టే భక్తులు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ శ్రీనివాసులు రెడ్డి, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సిగటోకా ఆకుమచ్చ తెగులుపై రైతులకు అవగాహన



తెగులుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాజంపేట రూరల్ : అరటి పంట సాగు చేసుకొనే రైతులకు ఉద్యాన అధికారులు సిగటోకా ఆకుమచ్చ తెగులుపై అవగాహన కల్పించారు. మండల పరిదీలోని అనంతరాజుపురం, బ్రాహ్మణపల్లి గ్రామాలలో బుధవారం రైతుల పంట పొలాల వద్ద మండల ఉద్యాన అధికారి జి. సురేష్‌బాబు ఆర్‌బీకే సిబ్బందితో కలిసి ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిగటోకా ఆకుమచ్చ ఎలా వ్యాప్తి చెందుతుందో రైతులకు వివరించారు. నివారణకు తీసుకోవాల్సిన చర్యలను విశదీకరించారు. పంట దిగుబడికి ఏఏ పురుగుమందులను ఏ సమయంలో వాడాలో తెలియజేశారు.

వందశాతం ఫలితాల సాధనే లక్ష్యం



రాజంపేట టౌన్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంతశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీఈఓ ఎద్దల రాఘవరెడ్డి తెలిపారు. స్థానిక మన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం డీఈఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో పాఠ్యాంశాల సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు వారికి పలు ప్రశ్నలు వేశారు. ఇదిలావుంటే పదవ తరగతి విద్యార్థులకు సోషల్, ఇంగ్లిష్ సబ్జెక్టులను బోధించి కొద్దిసేపు డీఈఓ ఉపాధ్యాయుడిగా మారారు. అలాగే నాడు–నేడు పనులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇక్కడి తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్నందున టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. విద్యార్థులు ఒకొక్క సబ్జెక్ట్‌లో ఏమేరకు మార్కులు సాధించగలరో తెలుసుకునేందుకు ఉపాధ్యాయులకు ఒక ప్రణాళికను ఇచ్చామన్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులందరూ శక్తివంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఏఎల్‌ఎం కుటుంబానికి ఆర్థికసాయం



ఓబులవారిపల్లె : చెన్నరాజుపోడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న అసిస్టెంట్ లైన్‌మెన్ పవన్ కుమార్ ఇటీవల విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుని కుటుంబానికి ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్రలు రూ. 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు ఏడీఈ బాలీజీ, ఏఈ విజయకుమార్ రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ గంగయ్య, లైన్‌మెన్‌లు, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

రాజంపేట : రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం పురపాలక కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు, 44 కార్మిక చట్టాలను రద్దుచేయాలని పనిగంటలను తగ్గించుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. మతోన్మాద బీజేపీ నుంచి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మున్సిపల్ కార్మికులు ఓబయ్య, లక్ష్మీదేవి, ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

మహా శివరాత్రి ఏర్పాట్లపై పరిశీలన

కడప డీఎస్పీ వెంకటశివారెడ్డి



కోనలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటశివారెడ్డి, అధికారులు

సిద్దవటం : వంతాటిపల్లె గ్రామ సమీపంలోని లంకమల అభయారణ్యంలోని నిత్యపూజ స్వామి కోనలో మహాశివరాత్రి ఏర్పాట్లను బుధవారం పరిశీలించామని కడప డీఎస్పీ వెంకటశివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి శ్రీనిత్యపూజ స్వామి కోనలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి బందోబస్తు చేయడానికి ఆప్రాంతాన్ని పరిశీలించామన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కల్గకుండా పంచలింగాల కోన సమీపంలో వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తులసీ నాగప్రసాద్, ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రభాకర్‌నాయుడు, డీఈ సునీల్, ఏఈ సుధాకర్, ఆలయం ఈఓ మోహన్‌రెడ్డి, చైర్మన్ పాటూరి కొండారెడ్డి, సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

పాఠశాలలకు పారిశుధ్య మెటీరియల్ పంపిణీ

సిద్దవటం : మండలం లోని 55 పాఠశాలల మౌలిక వసతుల కోసం మెటీరియల్‌ను పంపిణీ చేశామని ఎంఈఓ శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఈఓ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సంబంధించి మరుగుదొడ్లు, బాత్‌రూములు క్లీన్ చేయుట కోసం మెటీరియల్‌ను అందించడం జరిగిందన్నారు. పాఠశాలలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం ఈ మెటీరియల్‌ను మంజూరు చేయడం జరిగిందన్నారు. 7 నుంచి జరిగే ఫార్మెటివ్ అసైన్‌మెంటు –3 పరీక్షల ఓఎంఆర్ షీట్లను ఉపాధ్యాయులు 4వ తేదీన తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. లిప్ కార్యక్రమం మీద హైస్కూల్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా రిజిస్టర్ మెయిన్‌టెయిన్ చేయాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటిస్తూ రుచికి సంబంధించి విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు సులభతరమైన రీతి పాఠాలను బోధించాలన్నారు.